**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 19.09.2024** **సమయం 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. భారత ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తివంతంగా చేయడానికి ఒకే దేశం-ఒకే ఎన్నికలు దోహదపడతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. జమ్ము కాశ్మీర్లో శాసనసభ ఎన్నికల మొదటి దశ పోలింగు ప్రశాంతంగా ముగిసింది. ఓటింగ్ గరిష్టంగా 59 శాతంగా నమోదైయింది.

3. అట్టడుగు స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు మౌలిక వసతులు కల్పించటానికీ కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి డా.మన్ సుఖ్ మాండవీయ తెలిపారు.

4. రెండు మ్యాచ్ ల క్రికెట్ టెస్ట్ సీరీస్ లో భాగంగా భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య ఈ రోజు తొలి మ్యాచ్ చెన్నైలోని ఎం.ఏ చిదంబర స్టేడియంలో జరుగుతుంది.

--------------

## PM - ONE NATION

భారత ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తివంతంగా భాగస్వామ్యయుతంగా చేయడానికి ఒకే దేశం, ఒకే ఎన్నికలు పై ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ చేసిన సిఫారసులను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఒక పోస్టులో ప్రధానమంత్రి.... ఇందుకు సంబంధించి వివిధ భాగస్వామ్య పక్షాలతో సమగ్ర సంప్రదింపులు జరిపిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ సేవలను కొనియాడారు. (NSD)

--------------

## PM-WARDHA

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు మహారాష్ట్రలోని వార్ధాలో పర్యటిస్తారు. పీఎం విశ్వకర్మ కింద సంవత్సర కాలంలో జరిగిన ప్రగతి పై జరిగే ఈ జాతీయ విశ్వకర్మ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లబ్ధిదారులకు సర్టిఫికెట్లు రుణాలను అందజేస్తారు. 18 రకాల చేతివృత్తుల వారికి పీఎం విశ్వకర్మ పథకం కింద ప్రధానమంత్రి రుణాలను అందజేస్తారు. అలాగే పిఎం విశ్వకర్మ సంవత్సరకాల ప్రగతికి గుర్తుగా ఒక స్మారక స్టాంపును కూడా విడుదల చేస్తారు. అమరావతిలో మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్స్ అండ్ అపెరల్ పార్కుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ పార్కును మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెయ్యి ఎకరాల్లో అభివృద్ధి చేసింది. భారత్ ను భౌగోళిక వస్త్ర తయారీ కేంద్రంగా తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా వస్త్ర పరిశ్రమ కోసం మొత్తము 7 పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. వీటి ద్వారా ఆవిష్కరణలు, ఉపాధి కల్పన తో పాటు విదేశీ పెట్టుబడులు కూడా భారీ స్థాయిలో వస్తాయి. మహారాష్ట్ర ప్రభుత్వము ప్రారంభించనున్న ఆచార్య చాణక్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రారంభిస్తారు. 15 నుంచి 45 సంవత్సరాల మధ్య గల యువతకు నైపుణ్యా శిక్షణను ఇచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ కళాశాలలను ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒక లక్ష 50 వేల మంది యువతకు శిక్షణ లభిస్తుంది. మహిళలు స్టార్టప్ లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సాహం అందించడానికి ఉద్దేశించిన పుణ్య శ్లోక అహల్య దేవి హోల్కర్ ఉమెన్ స్టార్టప్ స్కీంను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ పథకం కింద మహిళా పారిశ్రామికవేత్తలకు 25 లక్షల రూపాయల వరకు సహాయం అందిస్తారు. ఈ పథకంలో వెనుకబడిన

తరగతుల మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన బలహీనవర్గాలకు 25శాతం నిధులను కేటాయిస్తారు. (NSD)

--------------

**CABINET-DECISIONS:**

మంత్రివర్గ నిర్ణయాలపై సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఒకే దేశం, ఒకే ఎన్నిక కింద రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారని.. మొదటి దశలో లోక్ సభకు, శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాతి వందరోజుల్లో స్థానిక సంస్థలైన పంచాయతీరాజ్, పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. దేశ విజ్ఞాన సాంకేతిక రంగాలకు ఊతం ఇచ్చే విధంగా చంద్రయాన్-4 వీనస్ ఆర్బిటరీ మిషన్ కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చంద్రునిపైకి మానవ యాత్రకు సంబంధించిన చంద్రయాన్-4 అలాగే శుక్ర గ్రహం వాతావరణాన్ని మరింత లోతుకు శాస్త్రీయంగా అర్థం చేసుకోవడానికి సంబంధించిన వీనస్ ఆర్బిటార్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పెరుగుతున్న వివిధ ఉత్పత్తుల ధరల నియంత్రణకు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రధానమంత్రి అన్నదాత ఆయ్ సురక్షన్ అభియాన్ కొనసాగింపుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. (NSD)

--------------

**J&K: VOTING**

జమ్ము కాశ్మీర్లో మొదటిది దశ శాసనసభ ఎన్నికల్లో గత 35 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్టంగా 59% పోలింగ్ నమోదైయింది. జమ్మూ కాశ్మీర్ లోని ఏడు జిల్లాలు పుల్వామా, సోఫియాన్, కూలగావ్, కిష్టవర్, అనంతనాగ్, రాంబన్, దోడ జిల్లాలోని 24 శాసనసభ స్థానాలకు జరిగిన ఎన్నికలు నిన్న ప్రశాంతంగా ముగిసాయి. ముఖ్యంగా యువత, మహిళ ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడాన్ని చూస్తే వారికి ప్రజాస్వామ్యం పట్ల ఉన్న అంకిత బావం స్పష్టమవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రజలు ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొనడం ద్వారా ప్రజలు బహిష్కరణ, హింసకు వ్యతిరేకమని బ్యాలెట్ కు అనుకూలంగా ఉన్నట్లు స్పష్టమైందని ఎన్నికల సంఘం తెలిపింది. జమ్మూ కాశ్మీర్ ప్రజలకు ప్రజాస్వామ్యం మీద పూర్తి విశ్వాసం నమ్మకం ఉన్నట్లు స్పష్టమైందని తెలిపింది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 32 మంది కేంద్ర పరిశీలకుల మధ్య పటిష్టమైన నిఘా తో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ను నిర్వహించారు. కాశ్మీర్ వలస ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన

24 ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఇంటి నుండి ఓటు వేసే ప్రక్రియను జమ్ము కాశ్మీర్లో తొలిసారి ప్రవేశపెట్టారు. (NSD)

--------------

**J&K: 2ND PHASE**

కాగా, మొదటిదశ ఎన్నికలు విజయవంతంగా పూర్తి అయిన తర్వాత ఈనెల 25న జరిగే రెండవ దశ పోలింగ్ కోసం ప్రచారం ముమ్మరంగా సాగుతోంది రెండవ దశలో ఆరు జిల్లాల్లోని 26 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఈ రెండవ దశ పోలింగ్ లో గండేర్బల్ శాసనసభ స్థానం కీలకంగా మారింది. ఇక్కడి నుంచి 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా, పిడిపి నుంచి బషీర్ అహ్మద్ మీర్, అవాని ఇతహాద్ పార్టీ నుంచి మహమ్మద్ ఆశాక్ మీర్, మాజీ ఎమ్మెల్యే ఇష్ఫాక్ జబ్బర్ ఇంకా స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం 1 లక్ష,29 వేల,114 మంది ఓటర్లు గల ఈ స్థానానికి ఎన్నికల సంఘం 157 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాగా తొలిసారి నమోదు చేసుకున్న ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నారు. (NSD)

--------------

**NIGHT GOYAL - AI**

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో కృత్రిమ మేధస్సు మిషన్ లర్నింగ్ ఫర్ ట్రేడ్ మార్క్ సెర్చ్ ఐ పి సార్థి చాట్ బోట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రపంచంలో భారత్ మూడవ అతిపెద్ద ట్రేడ్ మార్క్ వ్యవస్థగా నిలిచిందని, ఇటీవల ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల భారత్ ర్యాంక్ భవిష్యత్తులో మరింత మెరుగుపడుతుందని అన్నారు. స్టార్టప్‌లు, ఎం.ఎస్.ఎం.ఇ మహిళ పారిశ్రామికవేత్తలు, అకాడమిక్ ఇన్స్టిట్యూషన్లు వ్యక్తులు పేటెన్ల రిజిస్ట్రేషన్ కోసం చెల్లించే రుసుమును 80% మేరా తగ్గించనున్నట్లు మంత్రి తెలిపారు. (NSD)

--------------

**MP- PRESIDENT TOUR**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తమ మధ్యప్రదేశ్ రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు ఉజ్జయినికి చేరుకుంటారు అక్కడ జరిగే సఫాయిమిత్ర సమ్మేళన్ కార్యక్రమంలో సఫాయి మిత్రులతో రాష్ట్రపతి సంభాషిస్తారు అనంతరము ఉజ్జయిని-ఇండోర్ ఆరు వరసల రహదారి ప్రాజెక్టును వర్చువల్గా రాష్ట్రపతి ప్రారంభిస్తారు. స్వచ్ఛత మిత్రులకు ధృవ పత్రాలను రాష్ట్రపతి పంపిణీ చేస్తారు. శ్రీ మహా

కాళేశ్వర ఆలయాన్ని సందర్శించి తరువాత ఆలయ ప్రాంగణంలో సేవ స్వచ్ఛతాహి సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి శ్రమదానం చేస్తారు. చివరగా ఇండోర్లోని దేవి అహిలియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవములో రాష్ట్రపతి పాల్గొంటారు. (NSD)

--------------

**NADA:**

అట్టడుగు స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం ప్రోత్సాహం అందించేందుకు మౌలిక వసతుల కల్పించి సమ్మిళిత శిక్షణ ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా శాఖమంత్రి డా.మన్ సుఖ్ మాండవీయ తెలిపారు. ఏ నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులు దేశానికి సేవ చేయడానికి దీని ద్వారా అవకాశం లభిస్తుందని అన్నారు. నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ-నాడా నిన్న న్యూఢిల్లీలో నిర్వహించిన సమ్మిళిత సమ్మేళనాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగ క్రీడాకారులను మాదక ద్రవ్యాలు దూరంగా ఉంచడానికి నాడా పాఠ్యాంశాలను రూపొందించే పనిలో ఉందని అన్నారు. ఈ మేరకు జాతీయ మాదక ద్రవ్య నిరోధక సంస్థ నాడా విద్యామంత్రిత్వ శాఖతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని కూడా తెలియజేశారు. (NSD)

--------------

**TRUMP-MODI**

అమెరికా రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నిక ప్రచార సభలో మాట్లాడుతూ.. వచ్చే వారం ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలవనున్నట్లు తెలిపారు. ప్రచారంలో భాగంగా మిచ్చిగన్, ఫ్లింట్ సభల్లో ట్రంప్ ప్రసంగిస్తూ భారత్ తో అమెరికా వాణిజ్యం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ నెల 21, 23 తేదీల్లో మోదీతో సమావేశం అవుతానని ఈ సందర్భంగా తెలిపారు. 2017-21 సంవత్సరాల మధ్య డొనాల్డ్ ట్రంప్ అధ్యకుడిగా ఉన్నప్పుడు మోదీతో ట్రంప్ కి ప్రత్యేక స్నేహ సంబంధం ఉంది. (NSD)

--------------

## INDIA BANGLADESH CRICKET TEST

రెండు మ్యాచ్ ల క్రికెట్ టెస్ట్ సిరీస్ లో భాగంగా భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య ఈ రోజు తొలి మ్యాచ్ చెన్నైలోని ఎం.ఏ చిదంబర స్టేడియంలో జరుగుతుంది. గౌతం గంభీర్ భారత కోచ్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత జరుగుతున్న తొలి టెస్ట్ సిరీస్ ఇదే. బంగ్లాదేశ్ జట్టు సొంతగడ్డపై చిరకాల

ప్రత్యర్థి పాకిస్థాన్ పై 2-0 తేడాతో సిరీస్ ను కైవసం చేసుకుని ఆత్మవిశ్వాసం కనబరుస్తుంది. మరోపక్క భారత్ ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ ను 4-1 తేడాతో కైవసం చేసుకున్న భారత్ కూడా ఉత్సాహంగా ఉంది. (NSD)

--------------

**SANJIO EP-I 18.09.2024**

**PM-WARDHA**

Prime Minister Narendra Modi will visit Wardha, Maharashtra on Friday. He will participate in the National 'PM Vishwakarma' Programme there, marking one year of progress under PM Vishwakarma. During the programme, Mr Modi will release certificates and loans to PM Vishwakarma beneficiaries. Symbolizing the tangible support extended to artisans under this Scheme, he will also distribute credit under PM Vishwakarma to 18 beneficiaries under 18 trades. As a tribute to their legacy and enduring contribution to society, the Prime Minister will release a commemorative stamp dedicated to mark one year of progress under PM Vishwakarma.

Mr Modi will lay the foundation stone of PM Mega Integrated Textile Regions and Apparel (PM MITRA) Park at Amravati, Maharashtra. The one thousand acre park is being developed by Maharashtra Industrial Development Corporation as the State Implementation Agency. Government of India had approved setting up of seven PM MITRA Parks for the Textile industry. PM MITRA Parks are a major step forward in realising the vision of making India a global hub for textile manufacturing and exports. It will help in creating world-class industrial infrastructure that would attract large scale investment including foreign direct investment and encourage innovation and job creation within the sector.

Prime Minister will launch the "Acharya Chanakya Skill Development Center" scheme of Government of Maharashtra. Skill development training centres will be established in renowned colleges across the state to provide training to youth aged 15 to 45, enabling them to become self-reliant and access various employment opportunities. Around one lakh 50 thousand youths across the state will receive free skill development training each year.

Prime Minister will also launch "Punyashlok Ahilyadevi Holkar Women Startup Scheme". Under the scheme, early-stage support will be given to women-led startups in Maharashtra. Financial assistance up to 25 lakh rupees will be provided. 25 percent of the total provisions under this scheme will be reserved for women from backward classes and economically weaker sections as specified by the government. It will help women-led startups become self-reliant and independent.

**<><>ANUPAM/2027**

**PARAS : ANJALI MP-I 19.09.24**

**MP- PRESIDENT TOUR**

President Droupadi Murmu will reach Ujjain today on the second day of her Madhya Pradesh visit. Our correspondent reports that the President will interact with the Safai Mitras and will also attend the Safai Mitra Sammelan being organized in Ujjain.

**[V/C- SANJEEV]**

***President Droupadi Murmu will virtually attend the Bhoomi Pujan programme of Ujjain-Indore Six lane Road project today as the Chief Guest. The President will distribute certificates to the Swachhata Mitras. After visiting the Shri Mahakaleshwar Temple, Smt. Murmu will do Shramdaan in the temple premises under the Swachhata Hi Seva Pakhwada. The President will also visit Shri Mahakal Lok and interact with the craftsmen working in this premises.In the last leg of her MP visit, the President will attend the convocation ceremony of Devi Ahilya Vishwavidyalaya in Indore.Sanjeev Sharma Akashvani News, Bhopal***

**SANJEEV SHARMA /BHOPAL/MAIL/0616**

**PARAS MP-II 19.09.2024**

**INDIA BANGLADESH CRICKET TEST**

Indian Cricket team will face Bangladesh in the first Test of the two-match series beginning at MA Chidambaram Stadium in Chennai from today. This will be the first Test series that India will play after Gautam Gambhir took over as India coach.

Bangladesh enter the series with high confidence after a historic 2-0 clean sweep of Pakistan on its home soil - its first-ever against the rival. On the other hand, India's last Test assignment was a convincing 4-1 series win over England at home earlier this year. <><><> **NET/0337**

**NADA:**

Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya said that the government is committed to provide inclusive training and infrastructure to discover sporting talent from the grass root level. He said that the holistic approach will ensure that everyone regardless of background and ability can excel and contribute to the country's success. The Minister was speaking during the Inclusion Conclave organised by the National Anti-Doping Agency (NADA) in New Delhi today. Mandaviya asserted that NADA is working on inclusive anti-doping educational programs focusing on athletes with disabilities. The Minister also informed that the anti-doping body has also signed a Memorandum of Understanding with the Education Ministry for developing anti-doping content. NSD 11

**BAIG:MS NP-I 18.09.2024**

**NIGHT GOYAL - AI**

Union Minister for Commerce and Industry Piyush Goyal has announced that the government has decided to reduce the patent registration fee by 80 percent for startups, MSMEs, women entrepreneurs, academic institutions, and individuals. He made this announcement after inaugurating the Artificial Intelligence and Machine Learning tools for trademark searches and the IP Sarthi Chat Bot in New Delhi today.

Mr. Goyal stated that India has the third-largest trademark system in the world and that after implementing the newly launched initiatives, it will achieve a new position globally. He mentioned that these initiatives will save time in the trademark registration process, reduce the pendency of applications, and ensure high accuracy in trademark searches.

The Minister also said, his ministry is revamping the process system to ensure zero physical interface. In his interactions with stakeholders, he urged them to provide their valuable insights to strengthen the system of ease of doing business in the country.

**<><>RAHISUDDIEN/2208**

**PARAS:MS** **MP-I**

**19.09.2024**

**J&K ASSEMBLY POLLS: GANDERBAL (CONSTITUENCY PROFILE FOR MORN. BULLETIN)**

After the successful conduct of phase one Assembly Elections in Jammu and Kashmir yesterday, attention has now turned to the second leg of polling, scheduled for the 25th of this month. This phase will cover 26 Assembly seats across six districts of the Union Territory.

Among these seats, Ganderbal is a key Assembly constituency of Ganderbal district which will also go to polls in this second phase. To know more, let's listen to our Srinagar correspondent:

**(V/C- SUNIL KOUL)**

***With the successful culmination of the of the first phase of assembly elections, the campaigning for 2nd phase of polling is at its peak. Star campaigners of different parties and independent candidates are busy in holding rallies and roadshows besides conducting the door to door meetings.***

***Ganderbal constituency happens to be a key Constituency where 15 candidates of different political parties are in the fray.***

***Important among those is the former Chief Minister and Vice President of National Conference Omar Abduulah. Besides, some independent candidates Bashir Ahmad Mir of PDP, Mohammad Ashaq Mir of Awani Itehaad Party and former MLA Ishfaq Jabbar are the important candidates.***

***ECI has set up 157 polling stations in the Constituency where one lac 29 thousand 114 voters will exercise their right to vote. All arrangements***

***are being put in place to ensure the smooth conduct of polling in the constituency. The young and first time voters are very enthusiastic to exercise thier franchise this time. This is Sunil Koul for Akashvani News from Srinagar.***

**<><><>SUNIL KOUL/SRINAGAR/MAIL/0341 HRS**

**SANJIO EP-I 18.09.2024**

**PM-ONOE**

Prime Minister Narendra Modi has said that the Cabinet accepting the recommendations of the High-Level Committee on Simultaneous Elections is an important step towards making the Indian democracy even more vibrant and participative. In a social media post, Mr Modi complimented former President Ram Nath Kovind for spearheading this effort and consulting a wide range of stakeholders. **<><> ANUPAM/1909**

**REV CABINET-DECISIONS**

The government today accepted the recommendations of the High Level Committee constituted for exploring the idea of One Nation One Election paving the way for simultaneous elections across the country. Briefing media in New Delhi today **after the Union Cabinet meeting**, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, a high level committee constituted under the Chairmanship of former President Ram Nath Kovind held extensive deliberations with stakeholders including political parties and experts. He said it will be implemented in two phases. He said, in the first phase, Lok Sabha and Assembly elections will be held simultaneously while local body's elections like Panchayats and Municipalities will be conducted within 100 days of general elections.

**(S/B- Ashwini Vaishanw)**

The Minister informed that the government has approved Chandrayaan-4 Mission and Venus Orbiter Mission to give boost to the country's science and technology sector. He said the cabinet has approved the mission to the moon, named Chandrayaan-4 to develop and demonstrate the technologies to come back to Earth after successfully landing on the Moon.

Mr Vaishnaw also announced that the Cabinet has approved a mission to Venus, named Venus Orbiter Mission for scientific exploration and for better understanding of Venus atmosphere. **The mission is expected to launch in March 2028. He said, the total fund approved for the Venus Orbiter Mission is one thousand 236 crore rupees out of which 824 Crore rupees will be spent on the spacecraft.**

**(S/B- Ashwini Vaishanw)**

**Dipendra/Bhupendra/1717 hrs**

**<><><>**